**315 వ అధ్యాయం**

# ٣١٥ ـ بَابُ تَغْلِيظِ الْيَمِينِ الْكَاذِبَةِ عَمْداً

# ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధపు ఒట్టేయటం కఠినంగా వారించబడింది

١٧١٤ ـ عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنْ حَلَفَ عَلَى مَالِ امْرِىءٍ مُسْلِمٍ بِغَيْرِ حَقِّهِ لَقِيَ اللهَ وَهُوَ عَلَيْهِ غَضْبَانُ» قَالَ: ثُمَّ قَرَأَ عَلَيْنَا رَسُولُ اللهِ ﷺ مِصْدَاقَهُ مِنْ كِتَابِ اللهِ عَزَّ وَجَلَّ: ﴿إِنَّ الَّذِينَ يَشْتَرُونَ بِعَهْدِ اللَّهِ وَأَيْمَٰنِهِمْ ثَمَنًا قَلِيلًا﴾ [آل عمران: ٧٧] إِلى آخِرِ الآيَةِ مُتَّفَقٌ عَلَيْهِ.

1714. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అన్యాయంగా ఒకముస్లిం ధనాన్ని కాజేసే ఉద్దేశ్యంతో ప్రమాణం చేసేవాడు దేవుణ్ణి కలుసుకున్నప్పుడు ఆయన అతని మీద ఆగ్రహంతో ఉంటాడు.

తర్వాత దైవప్రవక్త (సల్లం) సర్వోన్నతుడైన అల్లాహ్ గ్రంథంలో నుంచి ఈ భావాన్ని బలపరచే సూక్తిని పఠించి వినిపించారు: "ఎవరు అల్లాహ్‌కు చేసిన వాగ్దానాన్ని, తమ ప్రమాణాలను స్వల్పమైన వెలకు విక్రయిస్తారో...." (ఆలి ఇమ్రాన్:77) (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని ముసాఖాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)*

١٧١٥ ـ وَعَنْ أَبِي أُمَامَةَ إِيَاسِ بْنِ ثَعْلَبَةَ الحَارِثِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مَنِ اقْتَطَعَ حَقَّ امْرِىءٍ مُسْلِمٍ بِيَمِينِهِ، فَقَدْ أَوْجَبَ اللهُ لَهُ النَّارَ.

1715. హజ్రత్ అబూ ఉమామా ఇయాస్ బిన్ సాలబా హారిసీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "(అబద్ధపు) ప్రమాణం ద్వారా ఒక ముస్లిం హక్కుని కాజేసేవాడికి దేవుడు నరకాన్ని

وَحَرَّمَ عَلَيْهِ الْجَنَّةَ» فَقَالَ لَهُ رَجُلٌ: وإنْ كَانَ شَيْئاً يَسِيراً يَا رَسُولَ اللهِ؟ قَالَ: «وَإِنْ كَانَ قَضِيباً مِنْ أَرَاكٍ» رَوَاهُ مُسْلِمٌ.

తప్పనిసరి చేసేస్తాడు. అతని కొరకు స్వర్గాన్ని నిషేధిస్తాడు."

అది విని ఒకతను, "అది మామూలు వస్తువయినా (ఆ శిక్ష పడుతుందా) దైవప్రవక్తా?" అని అడిగాడు. అందు కాయన, "అది 'పీలూ' చెట్టు కొమ్మ యినా సరే" అని చెప్పారు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని ఐమాన్ ప్రకరణం)*

١٧١٦ - وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «الْكَبَائِرُ: الإِشْرَاكُ بِاللهِ، وَعُقُوقُ الْوَالِدَيْنِ، وَقَتْلُ النَّفْسِ، وَالْيَمِينُ الْغَمُوسُ» رواه البخاري. وفي رِوَايَةٍ: أَنَّ أَعْرَابِياً جَاءَ إِلَى النَّبِيِّ ﷺ فَقَالَ: يَا رَسُولَ اللهِ! مَا الْكَبَائِرُ؟ قَالَ: «الإِشْرَاكُ بِاللهِ»

1716. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఘోరమైన పాపాలు ఇవి: అల్లాహ్‌కు ఇతరుల్ని సహవర్తులుగా నిలబెట్టడం, తల్లిదండ్రుల పట్ల అవిధేయతకు పాల్పడటం, (అన్యాయంగా) ప్రాణిని చంపటం, అబద్ధపు ప్రమాణం చేయటం." *(బుఖారీ)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఒక పల్లెటూరి వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! ఘోరపాపాలు ఏవి?" అని అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ, "అల్లాహ్‌కు ఇతరుల్ని సహవర్తులుగా నిలబెట్టడం" అని చెప్పారు. అతను "ఆ తర్వాత ఏది?" అని అడిగాడు. "అబద్ధపు ప్రమాణం" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం).

قَالَ: ثُمَّ ماذا؟ قَالَ: «الْيَمِينُ الْغَمُوسُ» قُلْتُ: وَمَا الْيَمِينُ الْغَمُوسُ؟ قَالَ: «الَّذي يَقْتَطِعُ مَالَ امْرِىءٍ مُسْلِمٍ!» يَعْنِي بِيَمِينٍ هُوَ فِيها كَاذِبٌ.

(ఉల్లేఖకుడు ఇలా అంటున్నారు): "అబద్ధపు ప్రమాణం అంటే ఏమిటి?" అని నేను అడిగాను. అందుకాయన "ఒక ముస్లిం ధనాన్ని కాజేసేది" అని చెప్పారు. అబద్ధపు ప్రమాణం చేసి (ధనం కాజేయటం) అని ఆయన భావం.

*(సహీహ్ బుఖారీలోని ఐమాన్ మరియు నుజూర్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

'గుమూస్' అంటే ముంచటం అని అర్థం. అబద్ధపు ప్రమాణం మనిషిని పాపంలో ముంచుతుంది. అందుకని దాన్ని "యమీనె గుమూస్" అని అంటారు. ఈ పాపానికి పరిహారం చెల్లించవలసిన అవసరం ఉందా లేదా? అన్న విషయంలో పండితుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి. కొందరు పండితులు పరిహారం చెల్లించవలసిందేనంటే మరికొందరు అవసరం లేదంటున్నారు. యమీనె గుమూస్ అనేది పరుల సొమ్మును కాజేయటం కోసం చెప్పబడే ఒక అబద్ధం. కనుక దానికి పాల్పడేవారు తౌబా చేసుకొని దైవాన్ని క్షమాభిక్ష కోరి హక్కుదారునికి హక్కు చెల్లిస్తే సరిపోతుందని రెండో వర్గం అభిమతం. ఈ అభిమతమే సరైనది. ఎందుకంటే కేవలం పరిహారం చెల్లించినంత మాత్రాన ఆ పాపం తొలగిపోదు. తాము చేసిన దౌర్జన్యపు పాపాన్ని కూడా తొలగించుకోవటం అవసరం.